## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**హుజూరాబాద్‌రూరల్:** హుజూరాబాద్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని టౌన్ ఏఈ ఎం.శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
**శంకరపట్నం:** తాడికల్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సంపత్‌రెడ్డి తెలిపారు. కన్నాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి మరమ్మతు పనులు చేస్తామన్నారు.
**వీణవంక:** వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట మండలాల్లోని పలు 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతు కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ రాజేందర్, ఏఈ సురేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అబాది జమ్మికుంటలో ఉదయం 11 గంటల మధ్యాహ్నం 12.30 వరకు, ఎలుబాక ఉదయం 9.30 నుంచి 11.30 వరకు, కోర్కల్ మధ్యాహ్నం 3 నుంచి 4.39, బిజిగిరిషరీఫ్ మధ్యాహ్నం 3 నుంచి 4.30, తనుగుల ఉదయం 11.30 నుంచి 1, బూజునూరు ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు, సిరిసేడు ఉదయం 9.30 నుంచి 11, పోతిరెడ్డి పల్లి లో మధ్యాహ్నం 12 నుంచి 1.30 వరకు అంతరాయముంటుందన్నారు.

### పేదలకు అండగా ఫౌండేషన్



నిత్యావసర వస్తువులతో లబ్ధిదారులు

**గంగాధర:** గామ ఫౌండేషన్ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఫౌండేషన్ నియోజకవర్గం ప్రాజెక్టు డైరెక్టర్ జోగు నర్సయ్య, కార్యదర్శి పొత్తూరి సురేశ్ పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి ఫౌండేషన్‌లో సభ్యులుగా ఉన్నవారికి శుక్రవారం మధురానగర్‌లో గల ఫౌండేషన్ కార్యాలయంలో నిత్యావసర సరుకులు అందజేశారు. ఐకేపీ ఏపీఎం పవన్‌కుమార్, జిల్లా సెక్రటరీలు చల్ల సరోజ, స్వప్న, ఎంసీవోలు సతీశ్, రమేశ్, రాకేశ్, శేఖర్, సురేఖ, సమత, సంపూర్ణ, స్రవంతి, అనిత, అనూష, శిరీష, శైలజ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### పుస్తెమెట్టెలు అందజేత



పుస్తెమెట్టెలు అందిస్తున్న నరేందర్‌సింగ్, డైరెక్టర్లు

**చిగురుమామిడి:** నవాబుపేట్ గ్రామానికి చెందిన గుల్ల లత–మొండయ్య కూతురు సౌజన్య వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తెమట్టెలు అందజేశారు. స్థానిక పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు ఠాకూర్ నరేందర్‌సింగ్ నేతృత్వంలో దాదాపు రూ.10వేల విలువ గల పుస్తెమెట్టెలను అందించారు. రూట్ సూపర్‌వైజర్ సీత రవి, డైరెక్టర్లు గుల్ల రవి, పోతరవేణి రాజయ్య, గుల్ల నాగరాజు, కాశవేని రాజయ్య, నంది రాములు, మర్రి బాలయ్య, ఐలయ్య, మంద రవీందర్, దండి చంద్రయ్య, పాల కేంద్రం కార్యదర్శి కుమ్మం శ్రీను పాల్గొన్నారు.

### పరీక్ష ప్యాడ్లు పంపిణీ



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన జగదీశ్వర్

**శంకరపట్నం:** కేశవపట్నం మోడల్ స్కూల్ ఎస్సెస్సీ విద్యార్థులకు గంగిశెట్టి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు జగదీశ్వర్ పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు రాజు, మహేందర్, మధుకర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

**హుజూరాబాద్‌రూరల్:** కందుగుల గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి భార్య సౌందర్యకు శుక్రవారం గ్రామ రిటైర్డు, ప్రైవేట్ ఉద్యోగులు, సామాజిక నాయకులు, యువత రూ.17వేలు అందజేశారు.

### లబ్ధిదారులు దరఖాస్తులు అందజేయాలి

**ఇల్లందకుంట:** దళితబంధు రెండో విడత నిధులు రానివారికి అండగా ఉంటానని హుజూరాబాద్ నియోజకవర్గ శాసన సభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి అనడంపై బీఆర్‌ఎస్ యువ నాయకుడు చాతల రంజిత్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి హుజూరాబాద్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులు దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

## గన్నేరువరంలో విదేశీయుల పర్యటన



అమెరికా దేశస్తులను సన్మానిస్తున్న జగన్, రాము

**గన్నేరువరం:** మండలంలో అమెరికా దేశస్తులు శుక్రవారం పర్యటించారు. అమెరికాలో స్థిరపడ్డ గన్నేరువరంకు చెందిన ద్వారకపూడి రాజీవ్ రతన్‌రెడ్డి అమ్మమ్మ గ్రామం కావడంతో నలుగురు మిత్రులైన కెవిన్, హెలెన్, హాలి, కార్లీని వెంట తీసుకొని గ్రామానికి చేరుకున్నారు. వారికి తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్, మండల అధ్యక్షుడు పుల్లెల రాము స్వాగతం పలికారు. పూలదండలు వేసి శాలువాలతో సన్మానించారు. గ్రామంలోని పంటపొలాలు, వ్యవసాయ బావులు, పండ్ల తోటలు, డైరీ ఫాంలు, చెరువులు, కుంటలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, లోయర్ మానేరు డ్యాం బ్యాక్ వాటర్ అందాలను తిలకించారు. ద్వాకరపూడి శారద, భిక్షపాపయ్య, రాజేంద్రచారి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మేయర్

**తిమ్మాపూర్:** విలీన గ్రామాల డివిజన్లకు అధిక ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ సల్ల శారదరవీందర్‌తో కలిసి భూమిపూజ చేశారు. నగరపాలక సంస్థకు చెందిన రూ.29లక్షల నిధులతో రెండుచోట్ల ఎస్‌డబ్ల్యూజీ డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభించారు.

## పనులు కల్పించాలని ఆందోళన



మొలంగూర్ గోదాం ఎదుట ఆందోళన చేస్తున్న ఎస్సీ సామాజికవర్గ హమాలీలు

**శంకరపట్నం:** మొలంగూర్ గ్రామంలో సహకార ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసేందుకు పనులు కల్పించాలని ఎస్సీ సామాజికవర్గానికి చెందిన హమాలీలు శుక్రవారం ఆందోళన చేశారు. మెట్‌పల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో మొలంగూర్ గ్రామ పంచాయతీ పరిధిలో మొలంగూర్, గుడాటిపల్లి, నల్లవెంకయ్యపల్లె గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడేళ్లుగా ఎస్సీ సామాజికవర్గానికి చెందిన సుమారు 30 మంది వరకు హమాలీలం పనులు చేస్తున్నామని, ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన మరో బ్యాచ్ హమాలీ పనులు చేస్తున్నాయన్నారు. గుడాటిపల్లి, ఎస్సీకాలనీ వరకు ధాన్యం తూకం వేశామని, ధాన్యం తూకం పనులు లేవని ఆరోపిస్తూ మొలంగూర్ గోదాం ఎదుట ఎస్సీ సామాజికవర్గానికి చెందిన హమాలీలు బైఠాయించారు. మొలంగూర్ గ్రామంలో రెండు బ్యాచ్‌లకు పనులు కల్పించాలని, గన్నీ సంచులు గోదాం నుంచి బయటకివ్వకుండా అడ్డుకున్నారన్నారు. చైర్మన్ సంజీవరెడ్డి ఇరువర్గాలతో సంప్రదింపులు జరిపారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో శనివారం ఇరువర్గాలతో చర్చలు జరుపుతానని చైర్మన్ స్పష్టం చేశారు. అయినా కొంతమంది గోదాం ఎదుట సాయంత్రం వరకు బైఠాయించారు.

### అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం



మాట్లాడుతున్న కమిషనర్ ఎండీ అయాజ్

**జమ్మికుంట:** మున్సిపల్ పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా తొలిగిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 28వ వార్డులో అక్రమంగా తాత్కాలిక షెడ్ నిర్మించిన స్థలాన్ని పరిశీలించారు. అక్రమ నిర్మాణంపై మున్సిపల్ అధికారులు పలుమార్లు చెప్పినా స్థానిక ప్రజాప్రతినిధి పట్టించుకోకుండా మున్సిపల్ ఉద్యోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. రోడ్డును ఆక్రమించడం చట్టవిరుద్ధమన్నారు. టీపీవో శ్రీధర్, టీపీఎఫ్ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థిని



వైష్ణవిని అభినందిస్తున్న డా.నరేందర్‌రెడ్డి

**రామడుగు:** పెద్దపల్లి జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి కరాటే పోటీల అండర్–17 విభాగంలో రామడుగు మండలం గోపాల్‌రావుపేటలోని అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన కె.శ్రీవైష్ణవి(9వతరగతి) ఎంపికైనట్లు ఆ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. గోదావరిఖనిలో ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి కరాటే పోటీల అండర్–17 విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని శుక్రవారం అభినందించారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న రమేశ్, శ్రీనివాస్‌రావు

**తిమ్మాపూర్:** పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అంతటి అన్నయ్యగౌడ్ ఇటీవల నియమితులయ్యారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ మాజీ సర్పంచులు తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు, రావుల రమేశ్ సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

**తిమ్మాపూర్:** ఇటీవల నిర్వహించిన 7వ ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అలుగునూర్ పారమిత వరల్డ్ స్కూల్‌లోని 8వతరగతికి చెందిన ఎం.సాకేత్ విశ్వాఘ్న, ఎండీ అబ్దుల్ అహ్మద్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. నవంబర్ 9, 10ల్లో నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల డైరెక్టర్ వి.యు.ఎం.ప్రసాద్ తెలిపారు. పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, పీఈటీలు జెట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్ పాల్గొన్నారు.

### వ్యాపారాల కోసమే రాజకీయాల్లోకి..



మాట్లాడుతున్న రవీందర్‌సింగ్

**గంగాధర:** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కొందరు వ్యక్తులు తమ వ్యాపారాల కోసమే రాజకీయాల్లోకి వస్తున్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాను విద్యార్థి దశ నుంచి బడుగు బలహీన వర్గాల కోసం పని చేస్తున్నానని మాజీ మేయర్ రవీందర్‌సింగ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరులోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే నాలుగు జిల్లాల్లోని పట్టభద్రులందరికీ ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకం తీసుకొస్తానన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, స్రవంతి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి

**హుజూరాబాద్‌రూరల్:** పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్‌లో శుక్రవారం చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. న్యాయమూర్తులు కిరణ్‌కుమార్, అలేఖ్య వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాది గోస్కుల శ్రీనివాస్, కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్ ఉన్నారు.

### పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



బొమ్మనపల్లిలో పశువుకు టీకా వేస్తున్న సిబ్బంది

**చిగురుమామిడి:** మండలంలోని 17 గ్రామాల్లో గత నెల 15 నుంచి ఈనెల 8 వరకు పాడి, ఇతర లోకల్ జాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ విజయ్‌భార్గవ్ తెలిపారు. శుక్రవారం చిగురుమామిడిలో విలేకర్లతో మాట్లాడారు. ఇందుర్తి సెక్టార్‌లో 1,160, చిగురుమామిడి సెక్టార్‌లో 4,580 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు.



తిమ్మాపూర్: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



చొప్పదండి: రక్తదానం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు



హుజూరాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న వొడితల ప్రణవ్

## రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**తిమ్మాపూర్:** ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌పై పోరాటం చేసి మెడలు వంచిన ధీరుడు రేవంత్‌రెడ్డి అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. అల్గునూర్ చౌరస్తాలో మానకొండూర్ నియోజకవర్గస్థాయిలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లేశంతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. భారీ కేక్‌ను కట్ చేశారు. పీసీసీ మీడియా సెల్ కోఆర్డినేటర్ పెట్టం నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా కార్యాలయ ఇన్‌చార్జి గోపు మల్లారెడ్డి, నాయకులు చెన్నబోయిన రవి, కె.మల్లేశం, రమేశ్, శ్రీకాంత్, బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పోలు రాము, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, మాచర్ల అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మార్క నర్సయ్య, ఆశిక్ పాషా, రజాక్ అబ్దుల్, ఎండీ హసన్, టి.శ్రీనివాస్, ఎ.కుమార్. జి.తిరుపతి, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.
టీఎస్‌ఆర్ యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, గుంటి మధు, చింతల లక్ష్మారెడ్డి, బుడగ కొండయ్య, తాళ్లపల్లి కిరణ్, గంకడి లక్ష్మారెడ్డి, హస్సన్, ఎండీ నిస్సార్, సిరిగినేని లక్ష్మణ్‌రావు, దొంత రమేశ్, రోడ్డ అనిల్, ప్రకాశ్ తదితరులున్నారు.
**చొప్పదండి:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, నిజానపురం చందు, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, మునిగాల సుధాకర్‌గౌడ్, రాజేశం, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.
**హుజూరాబాద్‌రూరల్:** పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు ప్రశాంత్‌యాదవ్, నాయకులు పత్తి కృష్ణారెడ్డి, కాజీపేట శ్రీనివాస్, పంజాల అరవింద్‌గౌడ్, మోరే అజయ్, మేకల రాజ్‌కుమార్, ఎడ్ల అఖిలేశ్, రామ్మోహన్, నిఖిల్, సాయితేజ్ ఉన్నారు.
పట్టణానికి చెందిన టీపీసీసీ ఎస్సీ సెల్ జాయింట్ మాజీ కన్వీనర్ దొంత రమేశ్ సీఎంను ఆయన నివాసంలో కలిశారు.
**గన్నేరువరం:** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరంలో నిర్వహించారు. గ్రామాల్లో గ్రామ శాఖల ఆధ్వర్యంలో జరిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
**గంగాధర:** మధురానగర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
**చిగురుమామిడి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్‌కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అందె పరశురాం, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి లచ్చిరెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.
**ఇల్లందకుంట:** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
**జమ్మికుంట:** మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ నాయకుడు కోటి, పట్టణంలోని కాకతీయ బిల్డింగ్ వద్ద నాయకుడు వెంకన్న, యూత్ కాంగ్రెస్ రవి, ఎన్‌ఎస్‌యూఐ ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
**సైదాపూర్:** జాగిర్‌పల్లి, వెన్కెపల్లి హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీపీ వీరేశం, వెంకటేశ్వర్లు, భాస్కర్ తదితరులున్నారు.



హుజూరాబాద్‌రూరల్: రాంపూర్ గ్రామంలోని ప్రధాన కాలనీలో ఉన్న మురుగు కాలువను శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిలిచి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
టి.సునీత, ఎంపీడీవో, హుజూరాబాద్, సెల్ నం.: 9989930709

**వాట్సాప్ చేయండి..**
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.
మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

## పిల్లల పోషణపై అవగాహన కలిగి ఉండాలి



చొప్పదండి: మాట్లాడుతున్న రమాదేవి

**చొప్పదండి:** పట్టణ పరిధిలోని తొగిరిమామిడికుంట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, జెండర్ స్పెషలిస్టు శైలజ, డాక్టర్ సమత, సీహెచ్‌వో వెంకటస్వామి పిల్లలు, తల్లులకు పిల్లల ఆరోగ్యం, అనీమియా వ్యాధి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మొబైల్ వాడకంపై అవగాహన కల్పించారు.
**గన్నేరువరం:** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో శ్రీమతి అన్నారు. మైలారం గ్రామంలో నిర్వహించిన శుక్రవారం సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల ప్రత్యేక అధికారి రామానుజ చార్యులు, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, ఐసీడీఎస్ ఇశ్రత్ సుల్తానా, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.
**శంకరపట్నం:** అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలు జరిగాయి. ప్రత్యేక అధికారి నాగార్జున, ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంపీవో ప్రభాకర్, సూపర్‌వైజర్లు కవిత, స్రవంతి పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



గ్యాస్ మంటలు ఎలా ఆర్పాలో వివరిస్తున్న అగ్నిమాపక అధికారులు, సిబ్బంది

**జమ్మికుంట:** పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి ఎస్‌ఐ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇళ్లలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే విద్యార్థులు సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. కళాశాల డైరెక్టర్ దుబ్బేట విజయరవీందర్, ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్‌రెడ్డి, చిరంజీవి, ప్రిన్సిపాల్ శివ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయికృష్ణ, సతీశ్, అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్‌ఐ శ్రీకాంత్

**చిగురుమామిడి:** గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని తిమ్మాపూర్ ఎక్సైజ్ ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం చిగురుమామిడిలోని డార్విన్ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎక్సైజ్ ఎస్సై భారతి, డార్విన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సమ్మిరెడ్డి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మాలతి, రమేశ్, సిబ్బంది కొండల్‌రెడ్డి, ధనలక్ష్మి, సురేశ్, వంశీ పాల్గొన్నారు.

### చంద్ర పుల్లారెడ్డికి నివాళి



చీమలకుంటపల్లెలో నినాదాలు చేస్తున్న నాయకులు

**గన్నేరువరం:** చీమలకుంటపల్లె గ్రామంలో సీపీఐ ఎంఎల్ అగ్రనేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతిని రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బామండ్ల రవీందర్, కార్యదర్శి మాషం ఆంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బామండ్ల కనకయ్య, నర్సయ్య, పోశయ్య, బాలయ్య, మల్లేశం, అనిల్, మహేందర్, గాలవ్వ, వజ్రవ్వ పాల్గొన్నారు.

### దళితబంధుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి



మాట్లాడుతున్న వాసు

**హుజూరాబాద్‌రూరల్:** దళితబంధు పథకంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయాలని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు కోరారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రకటించిన దళితబంధు పథకంలోని రెండో విడత డబ్బులపై ఫ్రీజింగ్ ఎత్తివేయకుండా దళితవర్గాలను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, మారముళ్ళ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
**హుజూరాబాద్‌రూరల్:** రెండో విడత దళితబంధు నిధుల విడుదలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ ఒక ప్రకటనలో కోరారు.

### అట్రాసిటీ కేసు నమోదు

**జమ్మికుంట:** కులం పేరుతో దూషించిన ఇద్దరిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి శుక్రవారం తెలిపారు. పట్టణంలోని శాలవాడకు చెందిన ఈర్ల రజిత అనే మహిళ మేనమామ తెలియకుండా ఇద్దరి మధ్య ఉన్న పొత్తుల గోడను స్థలాన్ని మడిపల్లి అనిల్ అనే వ్యక్తికి అమ్ముకున్నారు. ఆ సమయంలో ఈర్ల రజితకు చెందిన ఇల్లు మాకే అమ్మాలని, అనిల్, భార్య అనిత కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే సహించం

**జమ్మికుంట:** కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా మాజీ కోఆర్డినేటర్ పర్లపల్లి నాగరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాచపల్లి రమేశ్, మైస మహేందర్, దొగ్గల భాస్కర్, పాతకాల అనిల్, నాయకులు పాల్గొన్నారు.

### 14న ఇసుక వేలం

**వీణవంక:** హుజూరాబాద్ కోర్టు మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఈనెల 14న మండల కేంద్రంలో నాలుగు ట్రాక్టర్ల ఇసుకను వేలం వేయనున్నట్లు తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.